31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 21 జనవరి 2026 పేజీలు : 8

## మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల పరిశీలన

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 20 :** జగిత్యాల జిల్లాలో జరగబోయే ఐదు మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్లతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కౌంటింగ్ కేంద్రంగా ఏర్పాటు చేసిన జగిత్యాల పట్టణంలోని ఎస్కేఎన్ఆర్ డిగ్రీ కళాశాలను సందర్శించారు. కౌంటింగ్ హాళ్లు, బ్యారికేడ్లు, భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల అమరిక, స్ట్రాంగ్ రూమ్లు, ప్రవేశ-నిష్క్రమణ మార్గాలను వివరంగా పరిశీలించారు.



ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తూ కౌంటింగ్ ప్రక్రియను పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. కౌంటింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు

2లో

# మెడికల్ హబ్‌గా జగిత్యాల



- ప్రజలకు అందుబాటులో ఆధునిక వైద్య సేవలు
- ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- రూ. 235 కోట్లతో 450 పడకల ఆసుపత్రి భవనానికి శంకుస్థాపన మరియు క్రిటికల్ కేర్ భవనం ప్రారంభం

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 20 :** జగిత్యాల జిల్లాలో అందుబాటులోకి రానున్న అన్ని రకాల ఆధునిక వైద్య సేవలు.మెడికల్ కళాశాల,క్రిటికల్ కేర్ యూనిట్, మెడిసిన్ స్టోర్,450 పడకల ఆస్పత్రి ఏర్పాటుతో మెడికల్ హబ్‌గా మారనుందని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ, వయోవృద్ధులు,వికలాంగులు, ట్రాన్స్ జెండర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.మంగళవారం రూ. 235 కోట్లతో నిర్మించనున్న 450 పడకల ఆస్పత్రి భవనాలకు మరియు క్రిటికల్ కేర్ భవనాన్ని ప్రారంభించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,జగిత్యాల శాసన సభ్యులు సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ లతో కలిసి మంగళవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో మాతా, శిశు ఆరోగ్య కేంద్రం, మెడికల్



కళాశాల దగ్గర రూ. 235 కోట్లతో 450 పడకల ఆస్పత్రిని నిర్మించు కోబోతున్నామని అన్నారు. అలాగే రూ. 23.5 కోట్లతో నిర్మించిన క్రిటికల్ కేర్ యూనిట్, రూ.3 కోట్లతో ఏర్పాటు చేసిన సెంట్రల్ మెడిసిన్ స్టోర్లను ప్రారంభించుకున్నట్లు తెలిపారు. జగిత్యాల జిల్లా ప్రజలతో పాటు చుట్టు పక్క జిల్లాలకు చెందిన ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి రానుందని అన్నారు.రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వారికి క్రిటికల్ కేర్ ఏర్పాటుతో అత్యవసర వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. క్రిటికల్ కేర్,నూతన ఆస్పత్రి జిల్లాలోని 20 మండలాలు, ఐదు మున్సిపాలిటీల ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుంద న్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో జిల్లా కేంద్రంలో విద్య, వైద్యానికి అత్యధిక నిధులు మంజూర య్యాయని తెలిపారు.క్రిటికల్ కేర్ యూనిట్ ప్రారంభంతో దయాల సిస్,అత్యవసర ప్రసూతి శస్త్ర చికిత్సలు, మూడు ఆపరే షన్ థియేటర్లు అందుబాటులోకి రానున్నాయని అన్నారు.జగిత్యాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, జగిత్యాలను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.రానున్న బడ్జెట్ సమావేశాల్లో జగిత్యాల జిల్లాకు ప్రత్యేక మెడికల్ బిల్లు పెట్టేవిధంగా కృషి చేస్తానని తెలిపారు.జిల్లా వైద్యశాలకు కావాల్సిన పరికరాలు,బడ్జెట్ పరంగా అన్నివిధాలా జిల్లా మంత్రిగా కృషి చేస్తానని తెలిపారు.అన్నిరకాల వసతులు డాక్టర్లకు కావాల్సిన సౌకర్యా లు, ఫ్యాకల్టీ పరంగా, పరికరాల పరంగా, అన్నిరకాల సదుపాయాల గురించి రేపు రానున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. జిల్లాలోని ప్రయివేట్ హాస్పిటల్స్ కు ధీటుగా మన జగిత్యాల ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అన్నిరకాల వసతులు,పరికరాలు,అనుభవజ్ఞులైన డాక్టర్స్ అందుబాటులో ఉన్నారు. ప్రాణాలను కాపాడే గొప్ప అవకాశం వైద్యులకి మాత్రమే ఉన్నదని జిల్లా ప్రాంత ప్రజలకు గొప్ప వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు. జిల్లాలోని పేద ప్రజలకు ఆర్థికంగా వెనుకబడిన వారికి జగిత్యాల ప్రాంతం లో క్రిటికల్ కేర్ హాస్పిటల్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఆక్సిజన్ వెంటిలేటర్ ఇతర సదుపాయాలు ఉన్నాయని తెలిపారు.జిల్లా అభివృద్ధికి వందల కోట్ల నిధుల మంజూరు చేస్తున్న ముఖ్య మంత్రికి, మంత్రులకు జగిత్యాల జిల్లా ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.అనంతరం జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ నాలుగు వైపుల రహదారితో

2లో

## "తెలంగాణ రైజింగ్"లో భాగస్వామ్యం అవ్వండి

- 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలన్నదే మా సంకల్పం
- పారిశ్రామికాభివృద్ధికి అవకాశాలు పుష్కలం, పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలం
- ఇండియా పెవిలియన్" ప్రారంభోత్సంలో దిగ్గజ పారిశ్రామికవేత్తలను ఆహ్వానించిన మంత్రి శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్, జనవరి 20 :** "ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్"లో ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలిచిన రాష్ట్రంలో పెట్టు బడులు పెట్టి "తెలంగాణ రైజింగ్"లో భాగస్వామ్యం కావాలని దిగ్గజ పారి శ్రామికవేత్తలను రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారులి.పారిశ్రామికాభివృద్ధికి అన్ని రకాలుగా అనుకూలంగా ఉన్న తెలం గాణతో కలిసి పని చేసేందుకు.... రాష్ట్రాభివృద్ధిలో పాలు పంచుకునేం దుకు ముందుకు రావాలని వారిని సాదరంగా ఆహ్వానించారు. మంగళ వారం వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) వార్షిక సదస్సులో భాగంగా దావోస్ లో ఏర్పాటు చేసిన "ఇండియా పెవిలియన్" ప్రారంభోత్సవంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా దానిని

2లో

### పారదర్శకంగా ఎన్నికలను

## నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించాలి

- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 20 :** మున్సిపల్ ఎన్నికల నిర్వహణ బాధ్యతలను పారదర్శకంగా నిర్వర్తించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు మంగళవారం శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ,నిబంధనల గురించి స్పష్టమైన అవగాహన ఉన్నప్పుడే పొరపాట్లకు ఆస్కారం ఉండదని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం ద్వారా అందించిన హ్యాండ్ బుక్ (కర దీపిక) ను చదువుకుని సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని ఆదేశించారు.ఏ సందేహాలు ఉన్నా, అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా ఉండే మున్సిపల్ కార్యాలయాన్ని ఎంపిక చేసుకుని, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను ఎస్ఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగా రిటర్నింగ్ అధికారులు తమ స్వీయ పర్యవేక్షణలో విధులు

2లో

## ఆర్థిక సహాయం అందజేత



**చురకలు విలేకరి,కోరుట్ల,జనవరి 20 :** కోరుట్ల పట్టణానికి చెందిన దివ్యాంగుడు ఫెరోజ్ మృతి చెందగా వారి కుటుంబానికి జిల్లా దివ్యాంగుల కమిటి నాయకులు మంగళవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఫెరోజ్ కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ అజీజ్, అసర్ మహమ్మద్ ఖాన్,రాజయ్య,గణేష్, ఇంతియాజ్, రేహాన్, దేవాదాస్, బాబుజాన్, లక్ష్మణ్, రవి నాయక్, ఓంప్రకాష్, భూమయ్య, తిరుపతి, నవీద్ పాషా, మనోజ్, సాయి నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ ప్రెస్ క్లబ్ జేఏసీ నూతన కార్యవర్గం ఎన్నిక



**చురకలు విలేకరి, రాయికల్, జనవరి 20 :** రాయికల్ మండల ప్రెస్ క్లబ్ జేఏసీ నూతన కార్యవర్గం మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులుగా చింతకుంట సాయికుమార్,ప్రధాన కార్యదర్శిగా సింగిడి శంకర్,కోశాధికారిగా కడకుంట్ల జగదీశ్వర్,ఉపాధ్యక్షులుగా యాచమనేని కిరణ్ బాబు,సింగని శ్యాంసుందర్,సంయుక్త కార్యదర్శిగా తిరుమల శంకర్, కార్యవర్గ సభ్యులుగా గంగాధరి సురేష్,కళ్ళెం శ్రీనివాస్,ఎద్దండి జితేందర్ రెడ్డి, తీగుళ్ళ గోపాల్ రెడ్డి,కనికరపు లక్ష్మణ్,గౌరవ అధ్యక్షులు సయ్యద్ రసూల్,ఎన్నికల పర్యవేక్షకులుగా నాగమల్ల శ్రీకర్,గుర్రాల వేణు,పటేల్ నరేందర్, రసూల్,మచ్చ శేఖర్‌లు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో పాత్రికేయులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల పరిశీలన



**మొదటి పేజీ తరువాయి...**చేయాలని ఎస్పీ ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికల కౌంటింగ్ను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ పరిశీలనలో జగిత్యాల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్, జగిత్యాల మున్సిపల్ కమీషనర్ స్పందన, ఎస్ కే ఎన్ ఆర్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ అశోక్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఎన్నికలను నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించాలి

**మొదటి పేజీ తరువాయి...**నిర్వహించాలని సూచించారు. సమయ పాలనను పక్కాగా పాటిస్తూ, నామినేషన్ల స్వీకరణ కేంద్రం గదిలో తప్పనిసరిగా గోడ గడియారం అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు.శిక్షణ తరగతుల్లో సీపీఓ శ్రీనివాసాచారి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, అన్వేష్, మాస్టర్ ట్రెయినర్లు తదితరులు పాల్గొన్నారు.

# "తెలంగాణ రైజింగ్"లో భాగస్వామ్యం అవ్వండి

**మొదటి పేజీ తరువాయి...** నిర్మించాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమన్నారు.2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను10 శాతానికి చేర్చాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకుని... అందుకు అనుగుణం గా దార్శనికతతో కూడిన ప్రణాళికా బద్ధమైన అడుగులు వేస్తున్నామన్నారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చేలా నిపుణులు, పారిశ్రామికవేత్తలు, ప్రజల భాగస్వామ్యంతో కాంప్రెహెన్సివ్ రోడ్ మ్యాప్ ను సిద్ధం చేశామన్నారు.ఈ విజన్ డాక్యుమెంట్‌లో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చే కీలక రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చామన్నారు. ఫార్మాస్యూటికల్స్,లైఫ్ సైన్సెస్,బయో టెక్నాలజీ,హెల్త్ కేర్ ఇన్నోవేషన్,ఎలక్ట్రానిక్స్,సెమీ కండక్టర్స్,హార్డ్‌వేర్ మాన్యుఫ్యాక్చరింగ్,ఐటీ,ఐటీఈఎస్ ,ఏరో స్పేస్,డిఫెన్స్,టెక్స్ టైల్, అప్పారెల్ మాన్యుఫ్యాక్చరింగ్, ఫుడ్ ప్రాసెసింగ్, ఆగ్రో బేస్డ్ ఇండస్ట్రీస్, రెన్యువబుల్ ఎనర్జీ, గ్రీన్ టెక్నాలజీస్ తదితర రంగాల్లో తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అనుకూలతలు, అవకాశాలు,ఇక్కడి ఎకో సిస్టం గురించి వివరించారు.రాష్ట్రానికి కొత్త పరిశ్రమలను తీసుకొచ్చి... ఇక్కడి యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. దావోస్ వేదికగా తమ ప్రభుత్వం గత రెండేళ్లలో సుమారు రూ.2.5 లక్షల కోట్ల పెట్టుబడులను సమీకరించిందన్నారు.ఈ ఏడాది కూడా అదే స్ఫూర్తితో పారిశ్రామికాభివృద్ధికి ఉత్తమిచ్చేలా రూపొందించిన పాలసీలను వివరించి, దిగ్గజ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందు కొచ్చే లా కృషి చేస్తామన్నారు."తెలంగాణ బ్రాండ్" మరింత విశ్వవ్యాప్తం అయ్యేలా లైఫ్ సైన్సెస్ పాలసీ 2.O, తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్(టీఏఐహెచ్) ను దావోస్ వేదికగా లాంఛనంగా ఆవిష్కరిస్తామన్నారు.

### విప్లవ రచయితల సంఘం (విరసం)

# 30వ మహాసభలను విజయవంతం చేయండి

**-కరపత్రం ఆవిష్కరించిన ప్రజా సంఘాల నాయకులు**



**చురకలు విలేఖరి,కరీంనగర్, జనవరి 20 :** ఈనెల 24, 25 తేదీల్లో హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే విప్లవ రచయితల సంఘం (విరసం) 30వ రాష్ట్ర మహా సభలను విజయవంతం చేయాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య,పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి కోరారు.జిల్లా కేంద్రం లోని అమరవీరుల స్తూపం వద్ద ప్రజా సంఘాల నాయకులతో కలిసి మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విరసం,సిఎల్‌సి నేతలు మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా విప్లవోద్యమ దశలన్నింట్లో విరసం చురుగ్గా పని చేస్తోందన్నారు. నక్సల్బరీ, శ్రీకాకుళం రైతాంగ పోరాటాలు వసంత మేఘగర్జన వెలుగులో పుట్టిన విరసం భావజాల సాంస్కృతిక రంగాల్లో వర్గ పోరాట రాజకీయాలను కొనసాగిస్తోందని అన్నారు.సమాజంలో నెలకొన్న సామాజిక అసమానతలు,కులం, మత పీడనలకు వ్యతిరేకంగా వివిధ కళా రూపాలు,కథలు,కవిత్వం,నవలలు, సాహిత్యం ద్వారా దీర్ఘకాల ప్రజాపంథా, వర్గ పోరాట ఆవశ్యకతను ప్రజలకు తెలియజేస్తున్నదని అన్నారు.సాంస్కృతిక ,భావజాల దాడులు ప్రజలను మభ్యపెట్టడం కులం,మత ప్రతిపాధికనా విభజించడం.ఆర్థిక వ్యూహాలు ప్రజలకు డబ్బులిచ్చి ఉద్యమ నిర్మాణాలకు వ్యతిరేకంగా నిర్మాణాలను అభివృద్ధి చేయడం.రాజకీయ కుట్రలు దళారీ నాయకత్వాన్ని తీసుకురావడం. ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలు మేధావులపై నిర్బంధం, నిరసనకారులపై దాడులు వంటి చర్యలతో ప్రభుత్వం ప్రజలపై యుద్ధం చేస్తున్నదని ఆరోపించారు.ఈ సందర్భంలో విరసం తన 30 వ మహాసభలను నిర్వహిస్తున్నదని ప్రముఖ తమిళ రచయిత్రి సుకీర్త రాణి, కేరళ మార్క్సిస్ట్ నాయకులు అజిత్, ప్రొఫెసర్ కాశీం (ఓ యు) ప్రొఫెసర్ సరోజ్ గిరి (ఢిల్లీ యూనివర్సిటీ) నర్ల రవి, ప్రొఫెసర్ హరగోపాల్, కళ్యాణ్ రావు, సీమా ఆజాద్, పాణి వక్తలుగా పాల్గొంటున్నా ఈ మహాసభలకు పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు,కవులు, కళాకారులు, మహిళా, విద్యార్థి, యువత అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమార్ స్వామి, విప్లవ రచయితల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య, దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి మార్వాడీ సుదర్శన్,పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్ల కమిటీ సభ్యులు బండారి రాజలింగు, బండి శంకర్,శ్రీపతి రాజగోపాల్, నక్క సత్య నారాయణ,పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య కార్యవర్గ సభ్యులు కే రాజు కే అంజన్న రైతు కూలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెల్తురు సదానందం టాస్క్ రాష్ట్ర నాయకులు ఐత బాపు, ప్రజా సంఘాల నాయకులు మల్లేశం ఏ ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు కోరేపు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ హబ్‌గా జగిత్యాల



**మొదటి పేజీ తరువాయి...** రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా 450పడకల ఆసుపత్రి జగిత్యాల లో నిర్మాణం మరియు క్రిటికల్ కేర్ యూనిట్ ప్రారంభోత్సవం చేయటం జరిగిందని అన్నారు. తద్వారా రోడ్డు ప్రమాద,అత్యవసర ప్రసూతి బాధితులకు చాలా ఉపయోగం అని తెలిపారు. ఎన్‌ఎం సీ గైడ్ లైన్ ప్రకారం మెడికల్ కాలేజీ కి150 పడకల ఆసుపత్రి ఉండాలని అన్నారు. 150పడకల ఆసుపత్రి ఉండడం తో 450 పడకల ఆసుపత్రి జగిత్యాల కు వచ్చిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి మంత్రులు కృషితో నూతన ఆసుపత్రి నిర్మాణానికి భూమిపూజ చేయడం జరిగిందని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ చొరవతో 40కోట్ల నిధులు మంజూరు తో మెడికల్ కాలేజీ పనులు త్వరిత గతిన జరుగుతున్నాయని తెలిపారు.మెడికల్ కళాశాల కు అవసరమైన వైద్యులు నర్సింగ్ స్టాఫ్ కు ప్రభుత్వం ద్వారా గతంలోనే అనుమతులు పొందడం జరిగిందని తెలిపారు. గుండె నరాలు ప్లాస్టిక్ సర్జరీ ఇలా సూపర్ స్పెషాలిటీ వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నారని అన్నారు. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవ తీసుకుని జగిత్యాలకు అంబులెన్స్ ,ఎంఆర్ఐ స్కాన్,వైద్య విద్యార్థులకు గ్రామాల్లో వైద్య సేవలు గాను3 బస్సు లు అవసరం ఉంటుంది అని మార్చురి వ్యాన్ కూడా అవసరం ఉందని వినతి పత్రాన్ని అందజేశారు. రాష్ట్రం లోనే అత్యధికంగా16 పల్లె దవాఖాన లు జగిత్యాలకు మంజూరు అయ్యాయని తెలిపారు. 5వేల ఇండ్లు కు ఒక బస్తీ దవాఖాన అవసరం ఉందని మంజూరు చేయాలనీ కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు అన్ని రకాల వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. వైద్యానికి కావలసిన అన్ని రకాల పరికరాలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. జగిత్యాల జిల్లా మెడికల్ హాబ్ గా తయారైందని జిల్లా ఆస్పత్రిలో అనుభవజ్ఞులైన డాక్టర్స్ అందుబాటులో ఉన్నారని జిల్లా ప్రజలు అందరు ప్రభుత్వం అందిస్తున్న అన్నిరకాల వైద్యసదుపాయాలను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, మెడికల్ ప్రిన్సిపాల్ సునీల్ కుమార్, డి.ఎం.ఎచ్.వో సుజాత, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, వైద్య విద్యార్థులు, ఆశ వర్కర్లు, మరియు తదితరులు పాల్గొన్నారు.

# పసుపు రైతులు మార్కెట్‌కు పచ్చి పసుపును తీసుకురావద్దు

**-నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (20) :**
పసుపు రైతులు మార్కెట్‌కు పచ్చి పసుపును తీసుకు రావద్దని,తెమతో ఉన్న పసుపు తెస్తె ఆర్థికంగా నష్టపోతారని నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి సూచించారు.మంగళవారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మం దలం డబ్బా గ్రామంలో రైతులకు నిర్వ హించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతు బాగా ఎండిన,శుభ్రం చేసిన పసుపును తెస్తేనే వ్యాపారుల మధ్య పోటీ పెరిగి గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు. పచ్చి పసుపునకు లాట్ నంబర్లు ఇవ్వబడదని, దానికి త్వరగా ఫంగస్ (బూజు) సోకి నాణ్యత దెబ్బతింటుందని, రైతులు లాట్ నంబర్ తీసుకునేటప్పుడు మొబైల్ నంబర్ నమోదు చేయాలని, విక్రయం తర్వాత ఇనామ్ ద్వారా ఆన్‌లైన్ బిల్లు పొంది వెంటనే నగదు పోందాలన్నారు.మార్కెట్ యార్డు లో పచ్చి పసుపు విక్రయానికి అనుమతి లేదని,ఎండిన పసుపునకు అధిక ధర, పచ్చి పసుపుకు ఫంగస్ పట్టే ప్రమాదం ఉందని రైతులకు సుచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేశెట్టి జీవన్, రైతులు బైన నడిపి మల్లయ్య, బుక్య బన్సి లాల్, కనుక జగన్న,నుకల మల్లయ్య, మ్యాకల సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం ప్రజాబాట

**-మెట్‌పల్లి డివిజన్ విద్యుత్ శాఖ డిఈ మధుసుధన్**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (20) :** తెలంగాణ రాష్ట్రం లో విధ్యుత్ సమస్య పరిష్కారం కోసం ప్రజాబాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జగిత్యాల జిల్లా మెట్ పల్లి విధ్యుత్ శాఖ డిఈ మధుసుధన్ అన్నారు.ఇబ్రహిం పట్నం మండంలోని వర్షకోండ గ్రామం లో ప్రజాబాట కార్యక్రమన్ని మంగళ వారం నిర్వహించారు.ఈసందర్భంగా డిఈ విద్యుత్ సిబ్బందితో కలిసి గ్రామంలో పర్యటించి విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను పరిశీలించి, స్థానికులను సమస్యలు అడిగితెలుసుకున్నారు. గ్రామాలలో విద్యుత్ లోవోల్టేజీ సమస్యలు రాకుండా అవసరమైన మేర ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని సూచించారు.ఇళ్లపై ఉన్న విద్యుత్ వైర్లను తొలగించాలని,వేలాడుతున్న వైర్లను సవరించాలని అన్నారు. వేలాడుతున్న వైర్లను సరిచేసేందుకు విద్యుత్ పోల్స్ ఏర్పాటు చేయాల న్నారు.రైతులు కెపాసిటర్లు ఎర్పాటు చేసుకోవలని,విధ్యుత్ మరమ్మతుల సమయంలో జాగ్రత్తలు పాటించాలి సుచనలు చేశారు.గ్రామంలోని విద్యుత్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఏడిఈ జక్కుల అమరేంధర్,ఎఇ ప్రశాంత్ కుమార్ ,సర్పంచ్ పోనుకంటీ వెంకట్,లైన్ మైన్ రాము,ఎఎల్ ఎం నవిన్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# విద్యుత్ బాకాయిలు చెల్లించి సహకరించాలి

**-మెట్‌పల్లి డివిజన్ విద్యుత్ శాఖ అదికారి మధుసుధన్**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (20) :**
విధ్యుత్ బాకాయిలు చెల్లించి సహకరించాలని మెట్‌పల్లి డివిజన్ విధ్యుత్‌శాఖ అదికారి మధు సుధన్ అన్నారు.జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామాంలో విద్యుత్ విని యోగదారులను,పొర్టీ నిర్వహకులను కలిసి డిఈ మాట్లాడుతూ వినియోగ దారుల కోసం విధ్యుత్ శాఖ నాణ్యమైన విద్యుత్ ను అందచేస్తుదని,సంస్థకు వాడుకున్న విధ్యుత్ బకాయిలు చెల్లించాలన్నారు.బకాయిల వసూళ్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ శాఖ పై ఒత్తిడి పెంచుతున్నందున వినియోగ దారులు సహకరించాల్సిందిగా డిఈ కోరారు.ఈకార్యక్రమంలో ఎడిఈ అమర్ నాథ్,ఎఇ సతిష్, లైన్ మెన్ కోలిపాక రాజు,సహకసంఘ మాజీ చైర్మన్ అంకతి రాజన్న,రౌతు రాజేందర్,రెడ్డవేన జె రాజ్, పుప్పాల నాగేష్,కుమ్మరిపెల్లి మల్లేష్, గాంధరి శ్రీకాంత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర తపస్ అధ్యక్షునికి సన్మానం



**చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 20 :** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన వోడ్నాల రాజశేఖర్, రాష్ట్ర కార్యదర్శి బోనగిరి దేవయ్య, జిల్లా అధ్యక్షుడు బోయినిపల్లి ప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి కొక్కుల రాజేష్లను భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో అభినందించి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసిఎస్ రాజు, నాయకులు అశోక్ రావు, కాశీనాథం, అరవ లక్ష్మి, చిట్ల గంగాధర్, పోచమల్లు, దేవరాజం, వెంకట్రెడ్డి, శ్రీనివాస్, భూమన్న, గంగారాం, బాలన్న, శ్రీనివాస్, భుజంగం, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు గ్లౌజుల అందజేత



**చురకలు విలేకరి, వెల్లటూర్, జనవరి 20 :** వెల్లటూర్ గ్రామ పంచాయితీ పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న గ్రామ పంచాయితీ సిబ్బందికి మంగళ వారం మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు మెరుగు నరేష్ తనవంతు గా గ్లౌజులు అందించి ఉదారతను చా టుకున్నారు.తమకు విధుల్లో ఇబ్బందు లు కల్గకుండా చేతిగ్లౌజులు అందించిన నరేష్‌కు సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

## ఇబ్రహింపట్నం ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన నవీన్‌కుమార్




**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (20) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల ఎస్ఐగా జి.నవీన్ కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.ఇబ్రహింపట్నం మండలం లో ఎస్ ఐ గా పనిచేస్తున్న అనిల్ మల్లపుర్ మండలని బదిలీ కాగ,కథలపుర్ మండలం లో నవిన్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. సిబ్బంది సాదరంగా అహ్వానించి శు భాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా నవిన్ కుమార్ మాట్లాడుతూ శాంతిబద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తానని, ప్రజలకు నిధ్యం అందుబాటులో ఉంటానని ఎస్ ఐ పెర్కొన్నారు.

## మంత్రి అడ్లూరికి సీనియర్ సిటిజన్ల కృతజ్ఞతలు

**చురకలు విలేకరి,జగిత్యాల,జనవరి 20 :** జిల్లా కేంద్రంలోని తారకరామ నగర్ లో రూ. 1కోటి 50 లక్షలతో ప్రభుత్వ వృద్ధుల వసతి భవన్, జగిత్యాల పట్టణ బై పాస్ రోడ్ లో డే కేర్ సెంటర్ మంగళవారం ప్రారంభించిన రాష్ట్ర సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ తరపున జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవాల సందర్భంగా సీనియర్ సిటిజెన్స్ పిలుపు పత్రిక లను మంత్రి ఆవిష్కరించారు. అనంతరం సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ భవన్ కు ప్రభుత్వ స్థలం, నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని మంత్రి కి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కృష్ణా రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జీ. ఆర్. దేశాయ్, ఉపాధ్యక్షులు పి. హన్మంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాతం, ప్రతినిధులు ఎం. డి. యాకూబ్, పబ్బా శివానందం, కండ్ల గంగాధర్, పూసాల అశోక్ రావు, సంజీవ రావు,కరుణ, విజయలక్ష్మి, జిల్లా, డివిజన్, మండలం, గ్రామాల సీనియర్ సిటిజెన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యుత్ సత్వర సమస్యల పరిష్కారానికే పల్లెబాట

**-విద్యుత్ శాఖ ఏఈ సంతోష్**




**చురకలు విలేకరి,మల్లాపూర్,జనవరి 20 :** విద్యుత్ సత్వర సమస్యల పరిష్కారానికి పల్లె బాట కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఎఈ సీరిపురం సంతోష్ పేర్కొన్నారు.మంగళవారం మండలంలోని చిట్టాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గ్రామస్థులిస్తున పలు సమస్యలను విద్యుత్ అధికారులకు అందజేసి పలు సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ప్రణయ్, వార్డు అంజిరాజ్,శంకర్,రాములు,సంజీవ్,లక్ష్మినారాయణ,ఆశలు, విద్యుత్ సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ ఎస్ఐగా అనిల్



**చురకలు విలేకరి, మల్లాపూర్,జనవరి 20 :** మల్లాపూర్ ఎస్ఐగా అనిల్ మంగళవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ఎస్ఐ రాజు సిసిఎస్ కు అటాచ్ చేసినట్లు జిల్లా ఎస్పీ ఉత్వర్వులు జారీ చేశారు. కాగా ఇబ్రహీంపట్నం ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న అనిల్ నేడు మల్లాపూర్ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించగా పోలీస్ సిబ్బంది శుభాకాంక్షాలు తెలిపారు.

# అణగారిన వర్గాలకు కాంగ్రెస్ వ్యతిరేకమే



**చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 20 :** అణగారిన వర్గాలైన బీసీ ఎస్సీ ఎస్టీలకు కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి వ్యతిరేకమని, మధ్యప్రదేశ్ కాంగ్రెస్ ఎమ్మెల్యే ఫూల్ సింగ్ బరయ్య బీసీ ఎస్సీ ఎస్టీ మహిళలపై చేసిన అనుచిత వ్యాఖ్యలే నిదర్శనమని బిజెపి జిల్లా నాయకులు రాగిల్ల సత్యనారాయణ, కోశాధికారి సుంకేటి దశరథ రెడ్డి, మర్రి పెల్లి సత్యమ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఎస్సీ ఎస్టీ ఆదివాసి కులాలలో అందగత్తెలు ఉండరని, అయినా వారిపై లైంగిక దాడులు జరుగుతున్నాయన్నారు. వారితో సంభోగం జరిపితే తీర్థయాత్రలకు వెళ్లొచ్చినంత పుణ్యం దక్కుతుందని మాట్లాడడం అణగారిన వర్గాలను అవమానించడమే నన్నారు. లైంగిక దాడి చేస్తే పుణ్యం దక్కుతుందని పురాణాల్లో రాసిఉందని కాబట్టి తీర్థయాత్రకు వెళ్లలేని వారు అందుకు ప్రత్యామ్నాయంగా ఎస్సీ ఎస్టీ బీసీ మహిళలపై లైంగిక దాడులు చేస్తున్నారని వ్యాఖ్యానించడం యావత్ మహిళా లోకానికే అవమానకరమని మండి పడ్డారు. స్త్రీని దేవత రూపంలో చూసే భారతదేశంలో ఇలాంటి దుర్మార్గులు ఉండడం సిగ్గు చేటని ఇలాంటి ఎమ్మెల్యే ఫూల్ సింగ్ లను బహిరంగంగా ఉరితీయాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా అసలు మహిళల అనుమతి లేనిదే మానభంగాలు జరగవని అత్యాచారం జరిగే సమయంలో మహిళలు కూడా అందుకు సహకరిస్తున్నారని చేసిన వ్యాఖ్యలు కోట్లాది మహిళల హృదయాలను గాయపరిచాయని ఆవేదన వ్యక్తం చేశారు. వస్త్రధారణ విషయంలో నటి అనసూయ చేసిన వ్యాఖ్యలకు మద్దతు తెలిపిన మహిళా సంఘాలు, మహిళా కమిషన్, దళిత సంఘాలు, క్యాండిల్ ర్యాలీలు చేసేవాళ్లు తుక్డే తుక్డే గ్యాంగుల నోర్లు ఎందుకు మూతపడ్డాయని వీరంతా ఎమ్మెల్యే ఫూల్ సింగ్ విషయంలో ఎందుకు స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వేముల రోహిత్ దళితుడని అతనికి జరిగిన కుల వివక్ష పై చట్టం తీసుకువస్తావన్న ఏఐసిసి నాయకులు రాహుల్ గాంధీ తెలంగాణ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క దేశంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళలను కించపరిచేలా సొంత పార్టీ ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఎమ్మెల్యే ఫూల్ సింగ్ శాసనసభ సభ్యత్వాన్ని వెంటనే రద్దుచేసి కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి జైలుకు పంపించి సత్వర విచారణ జరిపించి శిక్ష పడేలా చేయాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో మాజీ కౌన్సిలర్ కాయితీ శంకర్, పట్టణ నాయకులు రాపర్తి రాజ్ కుమార్, బైరి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లిలో చైన్ స్నాచింగ్

**-ఆగంతకుల కోసం ముమ్మరంగా గాలింపు**

**-పట్టపగలే నగల దోపిడీ**



**చురకలు విలేకరి,మెట్‌పల్లి,జనవరి 20 :** జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలో మంగళవారం ఓ వృద్ధురాలి మెడలో నుంచి బంగారు గొలుసును ఎత్తుకెళ్లిన ఘటన చోటుచేసుకుంది. మెట్పల్లి పట్టణంలోని రాంనగర్ కాలనీలో గల చాకిరేవు వద్ద మధ్యాహ్నాం ఒంటి గంటకు బట్టలు ఉతుకుతున్న వృద్ధురాలి మెడలో ఉన్న బంగారు గొలుసు లాక్కెళ్లారు. ఈ సమయంలో అక్కడే ఉన్న ఆమె కుమారుడు అడ్డుకునే ప్రయత్నం చేయగా వృద్ధురాలైన తల్లి, కొడుకులపై దుండగులు ఒక్కసారిగా దాడి చేసి వృద్ధురాలు మెడలో నగలను బలవంతం గా లాక్కొని పరాయ్యారు. అగంతకుల దాడిలో వృద్ధురాలికి,ఆమె కొడుకుకు తీవ్రగాయాలయ్యాయి. దింతో వారిని మెట్ పల్లిలో గల ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. ఘటన స్థలానికి చేరుకున్న మెట్పల్లి పోలీసులు దుండగుల ఆచూకి కోసం విచారణ చేపట్టారు. పట్టణంలో పట్టపగలే దాడి జరగడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఇదిలా ఉండగా గుర్తు తెలియని వ్యక్తుల కోసం పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తుండగా జిల్లాలో ఎక్కడైన అనుమానస్పదంగా కనిపించే వారి పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ఎవరి పట్ల ఏమైనా అనుమానం వస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లకు సమాచారం ఇవ్వాలని మెట్పల్లి పోలీసులు సూచించారు.

## తెలంగాణ డిజిపి, ఇంటిలిజెన్స్ డిజిపిలను

# కలిసిన వెలిచాల రాజేందర్ రావు

**-డీజీపీ చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమం సత్ఫలితాలు ఇస్తుంది**

**-డిజిపి శివధర్ రెడ్డి, ఇంటిలిజెన్స్ డిజిపి విజయ్ కుమార్‌లకు అభినందనలు తెలిపిన వెలిచాల**





**చురకలు విలేకరి,కరీంనగర్, జనవరి 20 :** కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన వెలిచాల రాజేందర్ రావు హైదరాబాదులో మంగళవారం తెలంగాణ డిజిపి శివధర్‌రెడ్డి ఇంటిలి జెన్స్ డిజిపి విజయ్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శివదర్ రెడ్డి విజయ్ కుమార్‌ను రాజేందర్‌రావు శాలువాలతో సత్కరిం చారు. వారు రాజేంద్ర రావుకు అభినంద నలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజేందర్రావు పలు అంశాలపై డిజిపి ఇంటిలిజెన్స్ డిజిపితో చర్చించారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు డిజిపి శివధర్ రెడ్డి రోడ్డు ప్రమాదాల నివారణ ..మరణాల రేటును తగ్గించేందుకు అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమం సత్ఫలితాలు ఇస్తుందని రాజేందర్ రావు తెలిపారు. రాష్ట్రంలో రోజురోజుకు రోడ్డు ప్రమాదాలు తీవ్రంగా జరుగుతున్న దృష్ట్యా డిజిపి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టడం అభినందనీ యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గాయని ప్రజలంతా స్వచ్ఛందంగా పోలీస్ శాఖ అధికారులకు సహకరిస్తున్నారని చెప్పారు. డ్రగ్స్ మహమ్మారితోపాటు అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా నియంత్రించేందుకు పోలీస్ శాఖ డీజీపీ ఆధ్వర్యంలో పకడ్బందీగా వ్యవహరిం చడం శుభపరిణామం అని పేర్కొన్నారు. పోలీస్ శాఖ అధికారులు సిబ్బంది అంకితభావంతో పని చేయడం వల్ల భారతదేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో శాంతిభద్రతలు భేషుగ్గా ఉన్నాయని రాజేందర్రావు డిజిపి ఇంటిలిజేన్స్ డీజీపీలకు వివరించారు. భూ కబ్జాలు దౌర్జన్యాలు దోపిడీలు నేరాల నియంత్రణకు పోలీస్ శాఖ అధికారులు ఉక్కు పాదం మోపడం వల్ల రాష్ట్రంలో సామాన్య ప్రజలు ప్రశాంతంగా జీవనం సాగిస్తున్నారని రాజేందర్ రావు పేర్కొన్నారు.

## రైతులు ఎఫ్‌పిఓ సద్వినియోగం చేసుకోవాలి



**చురకలు విలేకరి,మల్లాపూర్,జనవరి 20 :** రైతులు ఎఫ్పీవోను సద్వినియోగం చేసుకోవాలని పాక్స్ కార్యదర్శి భూమేష్ రైతులకు సూచించారు. మంగళవారం మల్లాపూర్ ప్యాక్స్ పరిధిలోని ఓబులాపూర్, తండాలోని రైతులకు ఎఫ్పీవో పథకంపై అవగాహన కల్పించి, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్ తోట మాధురి-రాజారెడ్డి, బ్యాంక్ డిఈ శ్రీనివాస్, నాయకులు లక్పతి, క్రాంతి, జవహర్లాల్, ఉపసర్పంచులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పశు వైద్య శిబిరం



**చురకలు విలేకరి,గొల్లపల్లి,జనవరి 20 :** గొల్లపల్లి మండలం బిబిరాజు పల్లెలో పశుసంవర్ధక శాఖ పశుగణన అభివృద్ధి సంస్థ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత పశువైద్యశిబిరాన్ని మంగళవారం ప్రారంభించారు. డాక్టర్ అశోక్ పశువులకు గర్భ కోశ చికిత్స చేసి రైతులకు మందులు అందించారు. ఆయన మాట్లాడుతూ పాడి రైతులు పశు సంతతి పెంచుకోవడం కోసం పశు వులకు గర్భకోశ చికిత్స చేయించుకోవాలని,ఎదకు రాని పశువులకు తగిన మందులు వాడుకోవాలన్నారు. పశుగణన అభివృద్ధి సంస్థ జిల్లా సూపర్వైజర్ నరసయ్య మాట్లాడుతూ శీతాకాలంలో పశువులు ఏదకు వస్తాయి గనుక పశు వైద్యశిబ్బందిచే, గోపాల మిత్రులచే కృత్రిమ గర్భాదారణ చేయించుకుంటే మేలు జాతి రకపు దూడలు పుడతాయి అన్నారు. పుట్టిన 15 రోజుల నుండి నట్టల నివారణ మందును త్రాగించడం వలన దూడలు ఆరోగ్యంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుపతి,ఉప సర్పంచ్ సంధ్యారాణి వార్డు సభ్యులు పశు వైద్య సిబ్బంది రాజశ్రీ నిశాంత్ నరసయ్య,గోపాల మిత్రులు శ్రీకాంత్ రవీందర్ పాల్గొన్నారు.

## కాలువలో కారు బోల్తా..

**-14 మందికి గాయాలు**



**చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 20 :** జగిత్యాల జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించేందుకు బయలుదేరిన ఓ కుటుంబం వాహనం బ్రేకులు ఫెయిల్ అవడంతో కాలువలో పడిన సంఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనలో కారులో 14మంది ప్రయాణిస్తుండగా, 3 చిన్నారులకు, ఐదుగురు మహిళలకు తీవ్ర గాయాలవడంతో పోలీసులు అంబులెన్స్ లో వెంటనే జిల్లా కేంద్రంలోని జిజిహెచ్ కు తరలించి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. హైదరాబాద్ కు చెందిన ఓ కుటుంబం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనం అనంతరం కొండగట్టుకు బయలుదేరగా నాచుపల్లి జేఎన్ టియూ సమీపంలో ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. ఘటన పై స్థానిక పోలీసులు వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# జర్నలిస్టుల సంక్షేమం కోసం డబ్ల్యుజేఐ నిరంతర పోరాటం

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (అంతర్గాం)జనవరి 20 :** రాష్ట్రంలోని గ్రామీణ జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా(డబ్ల్యుజేఐ) పనిచేస్తున్నదని యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్,కార్యదర్శి శివనాద్రి ప్రమోద్ కుమార్‌లు అన్నారు.పెద్దపల్లి జిల్లా అంతర్గాం,రామగుండం మండలాల ప్రెస్ క్లబ్ సభ్యులు మంగళవారం కరీంనగర్ లో డబ్ల్యూజెఐ నేతలను కలిశారు.ఇప్పటి వరకు కొనసాగుతున్న తమ ప్రెస్ క్లబ్ లను డబ్ల్యూజేఐ అనుబంధంగా నిర్వహించుకోవడానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేయగా డబ్ల్యూజేఐ



నాయకులు అంగీకరించారు.ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ, సమాజాన్ని చైతన్య పరచడంలో జర్నలిస్టులు,విద్యావేత్తల పాత్ర కీలకమన్నారు.డబ్ల్యూజేఐ కృషి వల్ల ప్రింట్ మీడియాతోపాటు టెలివిజన్, రేడియో,డిజిటల్ మీడియాల్లో పనిచేసే జర్నలిస్టులు వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, కార్మిక భద్రతా పరిధిలోకి వచ్చాయన్నారు.తమ యూనియన్ దీర్ఘకాలిక పోరాటం వల్లనే కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నదని, దీనివల్ల ప్రింట్ జర్నలిస్టులతో సమానంగా డిజిటల్ మీడియా, టెలివిజన్, రేడియో జర్నలిస్టులూ అనేక ప్రయోజనాలు పొందనున్నట్లు తెలిపారు.జర్నలిస్టుల్లో ఐక్యత లోపించడం వల్లనే సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. డబ్ల్యూజేఐ నాయకులను కలిసిన వారిలో ప్రెస్ క్లబ్ ల అధ్యక్షులు పంజాల రాధాస్వామిగౌడ్, ప్రధాన కార్యదర్శి సందూరి చంద్రమౌళి, సంయుక్త కార్యదర్శి కాంపెల్లి మల్లిఖార్జున స్వామి, కోశాధికారి నగునూరి రాజయ్య గౌడ్ లు ఉన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 20 :** సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు నిరుపేదలకు వైద్య ఖర్చుల కోసం ఎంతగానో ఉపయోగపడుతున్నాయని ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి అన్నారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చెన్నిబాబు ఆధ్వర్యంలో లబ్ధిదారులైన కొత్త లిఖిత కు 22500 ఎనుగందుల స్నేహకు 22వేల రూపాయలు కాలువ కమలకు 60వేల రూపాయలు కొండి చరణ్‌కు 60వేల రూపాయలు ఒడ్నాల




లక్ష్మణ్‌కు 11వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఏఎంసీ చైర్మన్ షేక్ సాబేర బేగంగౌస్,ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి,పట్టణ అధ్యక్షులు చెన్ని బాబులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్ రెడ్డిలు మాట్లాడుతూ సిఎం రిలీఫ్ ఫండ్ అప్లై చేసుకునే నిరుపేదలు ఎల్లారెడ్డిపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హాస్పిటల్లకు సంబంధించిన బిల్లు ఫైళ్లను అందజేస్తే సకాలంలో ఇప్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ గుల్లపల్లి లక్ష్మారెడ్డి,వార్డు సభ్యులు అంతెరుపుల గోపాల్,కాంగ్రెస్ పార్టీ నాయకులు రఫిక్,గంట బుచ్చా గౌడు, పందిళ్ళ శ్రీనివాస్ గౌడ్ మిరియాల్కర్ చందు, షకీల్ బాయ్,ఏర్పుల శ్రీనివాస్, శనిగరపు బాలరాజు కోనేటి పోచయ్య, సోషల్ మీడియా ప్రతినిధి ఇలియాస్ బాబా, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి దేవి

# ఆత్మార్పణ దినోత్సవం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 20 :** వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతో పాటు రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో,ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఆర్యవైశ్య మహిళా సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా దేవి విగ్రహానికి పుష్పమాలలు వేసి, కుంకుమార్చనలు, అభిషేకాలు చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఆర్యవైశ్య సమాజానికి ఆదర్శంగా నిలిచిన వాసవి కన్యకా పరమేశ్వరి దేవి త్యాగం, ధర్మ పరిరక్షణ కోసం చేసిన ఆత్మార్పణ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని మహిళా సోదరులు పేర్కొన్నారు.మహిళా శక్తి, ధైర్యం, ధర్మనిష్ఠకు ప్రతీకగా దేవి నిలిచిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భజనలు, దీపారాధన కార్యక్రమాలు నిర్వహిం చారు. అనంతరం దేవి కృపతో సమాజం సుఖసంతోషాలతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.



## బండలింగంపల్లిలో ఇందిరమ్మ ఇళ్లను

# పరిశీలించిన ఎంపీడీవో



**చురకలు ప్రతినిధిఎల్లారెడ్డిపేట జనవరి 20 :** ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల ను ఎల్లారెడ్డిపేట ఎంపీడీవో సత్తయ్య స్థానిక సర్పంచ్ బాలరాజు నర్సా గౌడ్ మంగళవారం పరిశీలించారు. బండలింగంపల్లి గ్రామానికి మొదటిసారిగా 32 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా అందులో 12 మంది లబ్ధిదారులు తమ పరిస్థితులు బాగులేవని కట్టుకునే పరిస్థితులో లేమని రద్దు చేయమంటూ అదికారులకు వినతిపత్రాలు రాసి ఇచ్చారు.రెండు ఇందిరమ్మ ఇల్లు పూర్తి అయ్యి గృహప్రవేశాలకు సిద్ధంగా ఉన్నాయని ఆరు స్లాబు లేవల్ కు వచ్చినట్లు 10 ఇళ్ళు గోడల నిర్మాణాలు జరుగుతున్నాయని, మిగిలినవి పిల్లర్ లెవెల్లో బేస్ మీట్ వరకు పనులు జరుగుతున్నాయని బిల్లులు కూడా సక్రమంగానే వచ్చినట్లు గ్రామ సెక్రెటరీ కృష్ణ తెలిపారు.ఇందిరమ్మ ఇల్లను పరిశీలించిన వారిలో హౌసింగ్ ఏఈ చైతన్య మోత్కు బాలచంద్రం మార్పు దయాకర్ రెడ్డి కొడుముంజ దేవయ్య కొయ్యడ తిరుపతి తదితరులున్నారు.

## శిలాఫలకం ధ్వంసంపై నిరసన



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 20 :** పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని 24, 25 వార్డుల పరిధిలో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సంబంధించిన శిలాఫలకాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడంపై స్థానిక ఎస్సీ కాలనీ వాసులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. గతంలో ఈ భవన నిర్మాణానికి 19 లక్షల రూపాయల నిధులు మంజూరి కాగా ఈ మధ్య కాలంలో కొందరు కావాలనే కుట్రపూరితంగా శిలాఫలకాన్ని ధ్వంసం చేశారని సామాజిక కార్యకర్త బొంకూరి కైలాసం మండిపడ్డారు. ద్వాసమైన శిలాఫలకాన్ని పలువురితో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చర్యకు పాల్పడిన వారిపై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ ఎవరి వ్యక్తిగత ఆస్తి కాదని, ఇది అందరికీ అనుసంధానమైనదన్నారు. సమాజం మొత్తానికి ఉపయోగపడే ఇలాంటి ఆస్తులపై దాడులు చేయడం అమానుషమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎస్సీ కాలనీ వాసులు బొంకూరి రమేష్, మాచర్ల రమేష్ ,అంతర్గం శ్రీనివాస్, మాచర్ల నర్సయ్య, కుక్క సుధాకర్, బొంకూరి శ్రీధర్, మాచర్ల పోచాలు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 20 :** సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి స్వగృహంలో మంగళవారం ఎల్లారెడ్డిపేట మండలం సింగారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నాగపురి రాజుగౌడ్ ఆద్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.సిరిసిల్ల శాసన సభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి ఆద్వర్యంలో చేరిన బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదారంగా వారిని ఆహ్వానించారు.బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు నాగపురి రాజు గౌడ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు షేకు సమీర్ త్యాగల జాషువా,ఉమ్మడి స్వామి, మాజీ సర్పంచ్ గొల్లపల్లి మల్లేశం షేక్ గబ్బర్,సరవేని దేవయ్య షేక్ ఫరూక్ తదితరులు చేరారు.

## తిమ్మాపూర్ ఇన్చార్జ్ సబ్ రిజిస్టర్‌గా షాగుప్తా ఫిర్దోస్



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జనవరి 20 :** తిమ్మాపూర్ ఇన్చార్జి సబ్ రిజిస్టార్‌గా ట్రైని జిల్లా రిజిస్టార్ షాగుప్తా ఫిర్దోస్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. తిమ్మాపూర్‌లో ఇన్చార్జ్ సబ్ రిజిస్టర్‌గా ప్రస్తుతం పని చేస్తున్న సీనియర్ అసిస్టెంట్ విజయ పర్యవేక్షణలో ఆమె మూడు నెలల పాటు సబ్ రిజిస్టార్‌గా శిక్షణ తీసుకోనున్నారు. ఇటీవల గ్రూప్ వన్ ఫలితాలలో జిల్లా రిజిస్టర్‌గా ఉద్యోగం సాధించిన షాగుప్త ఫిర్దోస్ కరీంనగర్ జిల్లా రిజిస్టర్ కార్యాలయంలో మూడు నెలల శిక్షణ పూర్తి చేసుకున్నారు.ఇక్కడ కూడా మరో మూడు నెలల పాటు శిక్షణ పొందను న్నారు.ఆమెకు కార్యాలయ సిబ్బంది విజయ,మంజుల,అశ్వక్, బేగ్,బలరాములు పూలమొక్కతో స్వాగతం పలికారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు నాంది మోడల్ స్కూల్లు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (అంతర్గాం) జనవరి 20 :** విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వ మోడల్ స్కూల్లు నాంది అని నాంది అని అంతర్గాం తహసీల్దార్ తూము రవీందర్ పటేల్ అన్నారు. మంగళవారం తెలంగాణ మోడల్ స్కూల్ క్యాలెండర్ నుఅంతర్గాం తహసీల్దార్ తూము రవీందర్ పటేల్ ఆవిష్కరించారు.పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మండల కేంద్రం లోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ తూము రవీందర్ పటేల్ చేతులమీదుగా మోడల్ స్కూల్ టీచర్స్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మోడల్ స్కూల్స్ టీచర్స్ యూనియన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు టీచర్ ఆంగోత్ శ్రీనివాస్ మాట్లాడుతూ బాలల చదివే భవితకు వెలగనే నినాదంతో గ్రామంలో పట్టణంలో ఉన్నటువంటి ప్రతి విద్యార్థిని విద్యార్థులు తప్పకుండా చదువుకోవాలని



వారి తల్లిదండ్రులు కూడా ప్రతిరోజు తప్పకుండా పాఠశాలకు పంపించాలని అలాంటప్పుడే తల్లిదండ్రులకు వారి పిల్లలు చదువుకొని ఒక గొప్ప విద్యా వంతులుగా తయారై రాబోయే కాలంలో ఉన్నత చదువులు చదివి ఉద్యోగ, వ్యాపార పరంగా ముందుకు వెళ్లగలరని అది ఒక్క విద్యతోటే సాధ్యమని పిల్లలు ఎప్పుడైతే విద్యకు దూరంగా ఉంటారో వారి తల్లిదండ్రులు విద్యకు దూరంగా పెడుతారు.ఆ పిల్లలు చెడు అలవాట్లకు, మద్యం,మత్తు పదార్థాలకు బానిసై వారి జీవితం నాశనం చేసిన వారు తల్లిదండ్రులే అవుతారని కావున తప్పకుండా ప్రతి ఒక్క బాల బాలికలను వారి తల్లిదండ్రులు పాఠశాలకు పంపించాలని ప్రైవేట్ పాఠశాల వద్దు, ప్రభుత్వ బడులు ముద్దు అనే నినాదం తో ఎప్పుడు గురువు అనే ది కాకుండా ఒక అన్నలాగా తమ్ముడిలాగా ఒక తల్లితండ్రుల లాగా వారి పిల్లలను మేము చూసుకుంటామని అలాగే బుద్ధులు నేర్పిస్తామని అదే మా లక్ష్యం అంటూ ముందు సాగుతున్నామని మోడల్ స్కూల్ టీచర్స్ యూనియన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఆంగోత్ శ్రీనివాస్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ టీచర్స్ యూనియన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఆంగోత్ శ్రీనివాస్ నాయక్, అంతర్గాం తహశీల్దార్,తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు, అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు తూము రవీందర్ పటేల్, డిప్యూటీ తహశీల్దార్ మల్యాల తిరుపతి, టి టి ఎస్ అంతర్గాం సర్పంచ్ ఆంగోత్ రవికుమార్ నాయక్,జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్,గిర్దావర్లు సదెంక శ్రీమన్,గుంట రమేష్,యువకులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్లో..నాలుగోసారి బరిలో కేశిరెడ్డి లావణ్య

**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**

హుజురాబాద్ మున్సిపల్ 26 వ వార్డులో నాలుగోసారి కేశిరెడ్డి లావణ్య నర్సింహారెడ్డి పోటీలో ఉండబోతున్నారు. ఆమె మేజర్ గ్రామపంచాయతీలో ఓ సారి వార్డు సభ్యురాలిగా,అనంతరం నగరపంచాయతీ సభ్యురాలిగా, మున్సిపాలిటీలో కౌన్సిలర్గా ఎన్నికయ్యారు.తాజాగా నాలుగోసారి ఆమె పోటీ చేయనున్నారు.

**ఎవరీ లావణ్య?**

హుజురాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు కేశిరెడ్డి నర్సింహారెడ్డి సతీమణి లావణ్య. ఆమె తండ్రి కాటం (వల్లపురెడ్డి) రాజిరెడ్డి గతంలో హుస్నాబాద్ మండలం మీర్జాపూర్ ఎంపిటిసిగా పనిచేసారు. ఆమె మామ కేశిరెడ్డి రాంచంద్రారెడ్డి హుస్నాబాద్ మండలం కూచనపల్లి సర్పంచ్ గా పనిచేసారు. రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుండి



వచ్చిన లావణ్యకు హుజురాబాద్లో మంచి పేరుంది.మొదటిసారి వార్డ్ మెంబర్గా గెలిచినా నాటి నుండి ఇప్పటి వరకు మంచి పేరు తెచ్చు కుంది. ముఖ్యంగా పట్టణంలో ప్రధాన వ్యాపారకేంద్రంగా ఉన్న ఇందిరామార్గం, వరంగల్ రోడ్డు, జమ్మికుంట రోడ్డుకు ఆమె ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

**నాలుగోసారి గెలుపు సాధ్యమేనా?**

బి ఆర్ ఎస్ ఆవిర్భావం నుండి ఆ పార్టీలో పనిచేస్తున్న లావణ్య మొదట మాజీ ఎంపీ కెప్టెన్ వి. లక్ష్మీకాంతరావు నాయకత్వంలో, తదనంతరం అప్పటి మంత్రి, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ నాయకత్వంలో పనిచేసారు. 2021 నుండి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్నారు. ఆమె ప్రాతినిధ్యం వహిస్తున్న 26 వ వార్డులో ఆమె విస్తృతంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించారు. రోడ్ల, తాగునీటి సమస్యను పరిష్కరించారు. కొత్త డ్రైనేజీలు నిర్మించారు. హరిత హారం, పారిశుద్ధ్యం నిర్వహించారు. ప్రజలతో మమేకమై పనిచేస్తూ.. ఏ అవసరం వచ్చినా పరిష్కరిస్తూ... వివాదరహితురాలిగా.. పేరుతెచ్చు కున్నారు.పార్టీలకతీతంగా అందరూ.. లావణ్యను ప్రశంసిస్తారు అంటే.. అతిశ యోక్తి కాదు.రాబోయే ఎన్నికల్లో రిజర్వే షన్ అంశం కూడా లావణ్యకు కలిసి వస్తోంది.26వ వార్డు జనరల్ అయింది. దీంతో మరోసారి ఆమె పోటీ చేయడం, గెలవడం ఖాయం అనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తం అవుతోంది.

**అందరి సహకారంతోనే అభివృద్ధి : కేశిరెడ్డి లావణ్య**

హుజురాబాద్ 26 వ వార్డులో ప్రజలు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది సహకారంతోనే అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామని తాజా మాజీ కౌన్సిలర్ కేశిరెడ్డి లావణ్య తెలిపారు.వార్డుకు చెందిన వ్యాపారులు, ప్రజలు, యువత, మహిళలు, వైద్యులు తమకు ఎంతగానో సహకరించారని, వారి ప్రేమ,అభిమానం,సహకారం వెలకట్టలేమని అన్నారు.తనను సొంత కుటుంబ సభ్యురాలిగా ఆదరించారని గుర్తు చేసుకున్నారు.ప్రస్తుతం రిజర్వేషన్ అంశం కలిసివచ్చినందున మరోసారి ఓటర్లు సహకరించాలని,తనను ఆశీర్వ దించాలని వారి ఆశలు వమ్ము చేయ కుండా మరోసారి అభివృద్ధి కార్యక్ర మాలు చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని లావణ్య తెలిపారు.

# రోడ్డు భద్రత పాటించండి...ప్రమాదాలు నివారించండి

**-కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి20 :** రోడ్డు భద్రత పాటించి ప్రమాదాలు నివారించే బాధ్యత ప్రతి వాహనదారునిపై ఉందని కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ అన్నారు. మంగళ వారం "అరైవ్ అలీవ్ "కార్యక్రమంలో భాగంగా కమాన్ పూర్ క్రాస్ రోడ్డు వద్ద ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వం ఎన్నో అవగాహన సదస్సులను ఏర్పాటు చేయడం



జరుగుతుందని ఎస్ఐ అన్నారు. రోజురోజుకు రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతున్నాయని పేర్కొన్నారు. దీనికి కారణం ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపడం అతి వేగంగా వెళ్లడం ముఖ్య కారణమని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ పెట్టుకోవాలని అలాగే కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. చాలామంది రోడ్డు భద్రత పాటించడం లేదని దీంతో ఎదురుగా వచ్చే వారికి సైతం ప్రమాదాలు జరిగే సూచనలు ఉన్నాయని అన్నారు. మొబైల్ మాట్లాడుతూ నడపడం ప్రమాదకరమని సూచించారు. తమపై కుటుంబ సభ్యులు ఎంతో ఆధారపడి ఉంటారని వాహనంపై వెళ్లేటప్పుడు తగు సూచనలు పాటించి జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మల్లన్న, దాసి సతీష్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు తమ బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలి



**చురకలు విలేఖరి వీణవంక జనవరి 20 :** వీణవంక మండల కేంద్రంలో మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు స్నేహిత కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ రాజిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శోభారాణి హాజరై మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని మంచిగా చదివి భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు.మెడికల్ ఆఫీసర్ తేజస్విని మాట్లాడుతూ.. అమ్మాయిలలో ముఖ్యంగా హిమోగ్లోబిన్ చాలా తక్కువగా ఉంటుందని కాబట్టి ఆహారంలో ఆకుకూరలు కూరగాయలు పండ్లు పోషకాలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మురికి కాలువలో చెత్తాచెదారం తొలగింపు

**-పరిశీలించిన సర్పంచ్ పల్లె ప్రతిమపీవీరావు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 20 :** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పరిధిలోని ఏడవ వార్డు ప్రధాన రహదారిలో మంగళవారం మురికి కాలువలో పేర్కొని పోయిన చెత్తాచెదారం తొలగింపు జరిగింది. ఈ పనులను స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు పరిశీలించారు. ఆర్&బి రోడ్డు పక్కన కాలువలో భారీగా పిచ్చి మొక్కలు పెరిగాయని మట్టి కూరుకొని పోయిందని స్థానికులు ఫిర్యాదు చేశారు దీంతో స్పందించిన సర్పంచ్ పల్లె ప్రతిమ జే.సీ.బి ద్వారా ఈ చెత్తాచెదారం తొలగించేలా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ గంగుల సంతోష్, స్థానిక వార్డు సభ్యులు ఖండే సాహితీ పోశం, మాజీ సర్పంచ్ నాడెం లింగయ్య పాల్గొన్నారు.

## కోతులు పట్టడానికి ప్రత్యేకంగా బోనులు ఏర్పాటు



**చురకలు విలేఖరి వీణవంక జనవరి 20 :** సర్పంచ్ ఎన్నికల ఇచ్చిన హామీలలో భాగంగా శుక్రవారం కరీంనగర్ జిల్లా వీణవంక చల్లూరు గ్రామంలో సర్పంచ్ రామిడి సంపత్ రెడ్డి కోతుల బెడద నుండి ప్రజలకు విముక్తి కల్పించాలని ఉద్దేశంతో కోతుల కోసం ప్రత్యేక గా ఇనుపరాడ్లతో బోన్లు చేయించి గ్రామంలో ఏర్పాటు చేశారు.అందులో కోతులు చేరడంతో తర్వాత అడవి ప్రాంతాన్ని తీసుకెళ్లి కోతులను వదిలిస్తున్నారు. తర్వాత ఎన్నికల్లో వచ్చిన హామీ నిలబెట్టుకున్నందుకు సర్పంచ్ సంపత్ రెడ్డి,పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై దుష్ప్రచారాన్ని ఆపేయాలి

**-ఫిబ్రవరి 27న ఢిల్లీలో జాతీయస్థాయి ఓసిల మహాధర్నా**

**-ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు**



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, జనవరి 20 :** అగ్రవర్ణాల్లో ఆర్థికంగా వెనుకబడిన వారు రిజర్వేషన్లు లేక సంక్షేమ పథకాలు పొందలేక రాజ కీయ అవకాశాలకు దూరమవుతున్నారని ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు ఆవేదన వ్యక్తం చేసారు. మంగళవారం అయన హుజురాబాద్ లో విలేకరులతో మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో ఓసి అభ్యర్థులు 50 శాతం సీట్లు కూడా గెలుచుకోలేక పోయారని వివరించారు. పాలనలో అన్ని సామాజిక వర్గాలు ప్రాతినిధ్యం వహించి నప్పుడే ప్రజాస్వామ్యం అర్థవంతంగా ఉంటుందని అన్నారు. ఓటుబ్యాంకు రాజకీయాలతో ఓసిలకు తీవ్ర అన్యా యం జరుగుతోందని అన్నారు. స్థానిక ఎన్నికల్లో ఓసిలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పిం చాలని అయన డిమాండ్ చేశారు. రాజ్యాంగ బద్దంగా ఏర్పాటైన10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై జరుగుతున్న అసత్య ప్రచారాన్ని పోలాడి ఖండిం చారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పటిష్ట అమలుకు ప్రత్యేక జాతీయ కమిషన్ ఏర్పాటు చేయాలని పోలాడి రామారావు డిమాండ్ చేశారు. ఓసి ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు విద్యా, ఉద్యోగ, పోటీ పరీక్షలలో వయోపరిమితిని పెంచాలని, ఈడబ్ల్యూఎస్‌కు కేటాయించగా మిగిలిన బ్యాక్ లాగ్ పోస్టులను ఆ వర్గాల వారితోనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ జారీకి ఆదాయపరిమితిని రూ. 10లక్షలకు పెంచాలన్నారు. తమ డిమాండ్ల సాధనకు ఫిబ్రవరి 27 న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఓసి జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించ తల పెట్టిన జాతీయ స్థాయి ఓసిల మహా ధర్నాకు రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయాల కతీతంగా ఓసి సామాజిక వర్గీయులు తరలి వచ్చి విజయవంతం చేయాలని అయన కోరారు.

# అక్రమంగా విద్యుత్తు వాడకం,,,చోద్యం చూస్తున్న సెస్ అధికారులు,,,

**-చురకలు వార్తకు స్పందన**

**-అక్రమ విద్యుత్ వాడకంపై సెస్ అధికారుల కొరడా**

**-బండరాళ్ల పేలుడుకు ఉపయోగించిన సామాగ్రి స్వాధీనం... ఒకరిపై కేసు నమోదు ..**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 20 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ కేశవ పెరుమళ్ళ స్వామి గుట్ట దగ్గర గల ఓ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌కు యదేచ్ఛగా అక్రమంగా విద్యుత్ వినియోగించుకుంటూ ఒక వ్యక్తిగత కొంతకాలంగా బండరాళ్లు పేల్చడం కోసం వినియోగిస్తున్నాడు, అక్రమంగా విద్యుత్తు వాడకం,,,, చోద్యం చూస్తున్న సెస్ అధికారులు ,,,,అనే శీర్షికతో చురకలు తెలుగు దినపత్రికలో జనవరి 17వ తేదీన ప్రచురితమైన వార్తకు స్పందించి బండరాళ్ల బ్లాస్టింగ్‌కు వినియోగిస్తున్న స్థలాన్ని సెస్ విజిలెన్స్ ఏడి మల్లయ్య ఆధ్వర్యంలో సెస్ విజిలెన్స్ అధికారుల బృందం దాడులు జరిపి కేసు నమోదు చేశారు. సెస్ అధికారులు మంగళవారం దాడులు జరిపి పేలుళ్లకు ఉపయోగి స్తున్న విద్యుత్ వైర్లను,స్విచ్ బోర్డులను స్వాధీనం చేసుకొన్నారు, అలీ అనే యజమానిపై కేసు నమోదు చేసినట్లు విజిలెన్స్ ఏడి మల్లయ్య తెలిపారు. ఈ దాడుల్లో సెస్ విజిలెన్స్ ఏడి మల్లయ్యతో పాటు సెస్ విజిలెన్స్ ఏఈ అమూల్య, ఎల్లారెడ్డిపేట సెస్ ఏఈ పృథ్వీదర్ గౌడ్ లు ఉన్నారు. సెస్ అధికారుల అండదండలున్నట్లు ఆరోపించిన రైతులు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో పచ్చని పంట పొలాల మధ్య బండరాల్ల బ్లాస్టింగ్‌కు సెస్ హెల్పర్ల అండదండలున్నట్లు అట్టి అక్రమ కనెక్షన్ ను సెస్ హెల్పర్లు ప్రోత్సహించినట్లు రైతులు ఆరోపిస్తున్నారు.

**అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు**

అక్రమ విద్యుత్ వినియోగిస్తూ సెస్ కు లక్షల రూపాయల ఆదాయంకు గండి పడింది. ముమ్ముందు ఇలాంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సెస్ ఏఈ పృథ్వీదర్ గౌడ్ పేర్కొన్నారు.



చురకలు

అక్రమంగా విద్యుత్ వాడకం...చోద్యం చూస్తున్న సెస్ అధికారులు

Charakalu Telugu Daily

18 Jan 2026 - Page 6

# బీసీ సంక్షేమ సంఘం మంథని మున్సిపల్ కమిటీ నియామకం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంథని) జనవరి 20 :** బీసీ సంక్షేమ సంఘం మంథని మున్సిపల్ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఇందులోఅధ్యక్షునిగా బత్తుల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా మోదుంపురం విజయ్ నియమించినట్లు పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ రాష్ట్ర కార్యదర్శి పెంద్యాల రాంకుమార్ తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం మంథని మున్సిపల్ నూతన కమిటీని జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్, రాష్ట్ర కార్యదర్శి పెంద్యాల రామ్ కుమార్ లు మంగళవారం నియమించారు. మంథని మున్సిపల్ అధ్యక్షుడిగా గంగాపురి గ్రామానికి చెందిన పద్మశాలి సంఘం నాయకుడు బత్తుల సత్యనారాయణ ను, ప్రధాన కార్యదర్శిగా స్వర్ణకార సంఘం పట్టణ అధ్యక్షుడు మోదుంపురం విజయ్ కుమార్ లను వారు నియమించి నియామక పత్రాలను అందజేశారు. మంథని మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో బిసి కులాలన్నిటిని ఐక్యం చేసి బీసీ సంక్షేమ సంఘం పటిష్టతకు కృషి చేయాలని వారు సూచించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు ప్రతి కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఇంతకు ముందు వీరు కుల సంఘాలకు చేసిన సేవలను గుర్తించి వీరిని నియమించడం జరిగిందని వారు పేర్కొన్నారు. త్వరలోనే పూర్తిస్థాయి నూతన కమిటీని సమావేశం నిర్వహించి ప్రకటిస్తామన్నారు. ఈ సందర్భంగా బత్తుల సత్యనారాయణ, మోదుంపురం విజయ్ కుమార్ లు మాట్లాడుతూ బీసీ కులాలన్నిటిని సంఘటితం చేసేందుకు ప్రయత్నం చేస్తామని,సంఘం ఆదేశాల ను తూచా తప్పక పాటిస్తామని వారు హామీ ఇచ్చారు, తమను నియమించిన జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ రాష్ట్ర కార్యదర్శి పెంద్యాల రామ్ కుమార్ లకు వారు కృతజ్ఞతలు తెలిపారు. వీరి ఎన్నిక పట్ల పలు కుల సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# సమ్మక్క సారలమ్మ జాతరకు విస్తృత ఏర్పాట్లు

**-కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్**

**చురకలు ప్రతినిధి, హుజురాబాద్,జనవరి 20 :** హుజురాబాద్ పట్టణ శివారులోని రంగనాయకుల గుట్టవద్ద ఈనెల 28 నుంచి జరగనున్న సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ తెలిపారు. పట్టణంలోని రంగనాయక గుట్టలోని సమ్మక్క సారలమ్మ గద్దెలను సి ఐ కరుణాకర్ తో కలిసి అయన మంగళవారం సందర్శించారు. సమ్మక్క సారలమ్మ జాతర గోడ ప్రచార పత్రికను అయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ.. సమ్మక్క సారలమ్మ కమిటీ సభ్యులు భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పర్యవేక్షించాలని కోరారు. సమ్మక్క సారలమ్మ జాతర అనే భక్తులకు ఎంతో విశ్వాసం నమ్మకం అని తెలిపారు. జాతరకు వేలాది మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని, తాగు నీటి ఏర్పాట్లు చేయాలని, ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాట్లు చేయాలని కోరారు. కమిటీ సభ్యులను ప్రణవ్ సన్మానించారు. అనంతరం గద్దెల వద్ద సమ్మక్క సారలమ్మకు బంగారం చెల్లించి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# అర్హులైన వారికి అందరికీ ఇందిరమ్మ గృహాలు

**-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 20 :** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ గృహాలు ఇవ్వడం జరుగుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. మంగళవారం పెద్దపల్లి పట్టణంలోని 1,3,4, 5,23, మరియు 31వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ మరియు శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతకుంట విజయరామణారావు పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఇందిరమ్మ ఇండ్ల 54 మంది లబ్దిదారులకు పట్టాలను అందచేశారు. ఈ సందర్భంగా విజయ రమణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతన ప్రభుత్వం అని రుజువు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్,మేనేజర్ లింగయ్య పాల్గొన్న వార్డ్ ప్రజలు,నాయకులు మరియు ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో ఎద్దు మృతి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 20 :** కమాన్‌పూర్ మండలం గుండారం గ్రామపంచాయతీ పరిధిలోని రాజాపూర్‌కు చెందిన గడ్డి ముత్యాలు కు చెందిన ఎద్దు విద్యుత్ ఘాతంతో మృతి చెందింది. రామగిరి,కమాన్ పూర్ మండలాల శివారులో గల రాజుభాయమ్మ మాటు చౌతవాగు వద్ద గల ట్రాన్స్ఫార్మర్ ప్రక్కన మేస్తూ విద్యుత్ ఘాతానికి గురైంది. నిరుపేదైన గడ్డి ముత్యాలు పెద్ద ఎద్దు మృతి చెందడంతో ఆ రైతు యొక్క రోదనలు మిన్నంటాయి. ఎద్దు విలువ సుమారు 80000 రూపాయలు ఉంటుందని బాధిత రైతు గడ్డి ముత్యాలు తెలిపారు. కాగా కల్వచర్ల లైన్మెన్ శ్రీనివాస్ ప్రమాదవ స్థలానికి వచ్చి వివరాలు సేకరించారు. బాధిత రైతుకు 80000 రూపాయల నష్టపరిహారాన్ని ప్రభుత్వం చెల్లించాలని మాజీ జడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి గుండారం ఉపసర్పంచ్ అంబిరి రాజేందర్ ప్రభుత్వాన్ని కోరారు.

# రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి : కరీంనగర్ సీపీ గౌష్ ఆలం

**చురకలు క్రైమ్ ప్రతినిధి, కరీంనగర్,జనవరి 20 :** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా 'అరైవ్ – అలైవ్' అవగాహనా సదస్సు మంగళవారం స్థానిక పద్మనాయక కల్యాణ మంటపంలో జరిగింది. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ,గత ఏడాది కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాల వల్ల 200 మంది మృతి చెందారని ఆందోళన వ్యక్తం చేసారు. రోడ్డు ప్రమాదాల నివారణ కేవలం పోలీసుల చర్యలతోనే సాధ్యం కాదని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండి, వాటిని బాధ్యతాయుతంగా పాటించినప్పుడే ప్రమాద రహిత సమాజం సాధ్యమవుతుందని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అన్నారు.

**ప్రాణనష్టానికి మానవ తప్పిదాలే కారణం:**

గత ఏడాది కమిషనరేట్ వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల వల్ల 200 మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని సీపీ అన్నారు. ఇందులో ఎక్కువ శాతం ప్రమాదాలు సీట్ బెల్టు ధరించ కపోవడం,హెల్మెట్ లేకపోవడం, అతివేగం మరియు మద్యం సేవించి వాహనం నడపడం వంటి మానవ తప్పిదాల వల్లే జరిగాయని



తెలిపారు. 85 శాతం బాధితులు పురుషులే: ప్రమాదాల్లో మరణించిన వారిలో 85 శాతం మంది పురుషులు ఉండటం గమనార్హమని, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులే ఎక్కువగా ప్రమాదాలకు గురవుతు న్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**బ్లాక్ స్పాట్లపై ప్రత్యేక నిఘా:**

కరీంనగర్ నుండి హైదరాబాద్, వరంగల్, జగిత్యాల, సిరిసిల్ల మరియు చొప్పదండి వెళ్లే ప్రధాన రహదారుల్లో ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉన్న 'బ్లాక్ స్పాట్లను' గుర్తించామని సీపీ తెలిపారు. అక్కడ ప్రత్యేక నిఘాతో పాటు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.

**డిఫెన్సివ్ డ్రైవింగ్ అలవరచుకోవాలి:**

రాష్ట్ర డీజీపీ ప్రారంభించిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేస్తున్నామని.. పరిసరాలను గమనిస్తూ వాహనం నడిపే 'డిఫెన్సివ్ డ్రైవింగ్' పద్ధతిని ప్రతి ఒక్కరూ అలవరచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సీపీ తన విద్యార్థి దశలో ఎదుర్కొన్న అనుభవాలను ఉదాహరణగా చెబుతూ రోడ్డు భద్రత ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతేకాకుండా కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులందరి తో రోడ్డు భద్రత నియమాలను పాటిస్తా మని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్ర మంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, డిటివో శ్రీకాంత్ చక్రవర్తి,ఏసీపీలు వెంకట స్వామి,యాదగిరి స్వామి, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వీరా స్వామి,డాక్టర్ సాయిదీప్, రిటైర్డ్ ప్రిన్సి పాల్ నీలం సంపత్,ఇన్స్పెక్టర్లు రాం చందర్ రావు,సృజన్ రెడ్డి మరియు వివిధ కళాశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పార్టీ శిబిరాల్లో ఆశావహుల సందడి



పాడి కౌశిక్ రెడ్డి



ఈటల రాజేందర్



బండి సంజయ్



వొడితల ప్రణవ్ బాబు

## -మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ టికెట్ల కోసం క్యూ కడుతున్న నేతలు

**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**

హుజురాబాద్, జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ టికెట్లు ఆశిస్తున్న ఆశావహులు నియోజకవర్గ ఇంచార్జిలవద్ద క్యూ కడుతున్నారు. ప్రతి వార్డు నుండి పార్టీ టికెట్లు ఆశిస్తున్న వారితో ఆయా కార్యాలయాల్లో సందడి కనిపించింది. బిఆర్ఎస్ నేతలు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కార్యాలయం వద్ద, కాంగ్రెస్ ఆశావహులు సింగాపురంలోని వొడితల ప్రణవ్ బాబు ఇంటివద్ద, బిజెపి నేతలు జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఇంటివద్ద కనిపించారు. కాగా మరికొందరు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ దగ్గరికి, కేంద్ర మంత్రి బండి సంజయ్ వద్దకు వెళ్లారు. టికెట్ల కేటాయింపు నియోజకవర్గ ఇంచార్జిలకు తలనొప్పిలా మారుతోంది. ఒకేస్థానాన్ని ఇద్దరు ముగ్గురు అడుగుతున్నారు. అలాగే రిజర్వేషన్ కలిసిరాని నేతలు వేరే వార్డులో టికెట్లు అడుగుతున్నారు. దీంతో వివాదాలు చెలరేగుతున్నాయి. కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీలు సర్వే ఆధారంగా అభ్యర్థుల ఎంపిక చేస్తామని, అధిష్ఠానం నిర్ణయానికి అందరూ కట్టుబడి ఉండాలని చెప్తున్నాయి. హుజురాబాద్ చైర్మన్ ఎస్సి మహిళకు, జమ్మికుంట చైర్మన్ ఎస్సి జనరల్ కు రిజర్వు అయినప్పటికీ పోటీ కూడా అధికంగానే ఉంది. అయితే ప్రధాన పార్టీలు గెలుపు కోసం ఇతర పార్టీల నేతలకు కూడా గాలం వేస్తున్నాయి. గెలుపు అవకాశం ఉన్న అభ్యర్థులకు తమ పార్టీ కండువాలు కప్పుతున్నాయి. ఎన్నికల్లో గెలవాలంటే మంచిపేరుతో పాటు అంగబలం అర్థబలం పుష్కలంగా ఉండాలని అలాంటివారే బరిలో నిలవాలని లేకుంటే వారికి, పార్టీకి నష్టం కలుగుతుందని, పోటీ చేసే అభ్యర్థులు ఒకటికి రెండుసార్లు పునరాలోచన చేయాలని నియోజకవర్గ నేతలు చెబుతున్నారు. ఏది ఏమైనా రాబోయే హుజురాబాద్, జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల్లో త్రిముఖ పోటీ ఖాయంగా కనబడుతోంది. మున్సిపాలిటీలను కైవసం చేసుకుని తమ సత్తాను, బలాన్ని చాటాలని ప్రధాన పార్టీలు భావిస్తున్నాయి.

### ఏఐ రంగంలో తెలంగాణతో

# భాగస్వామ్యానికి రాయల్ ఫిలిప్స్ ఆసక్తి

## -హైదరాబాద్‌లో నాలెడ్జ్ హబ్ ఏర్పాటుపై చర్చ

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (దావోస్) జనవరి 20 :** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో తెలంగాణతో భాగస్వామ్యమయ్యేందుకు ప్రముఖ హెల్త్ టెక్ సంస్థ రాయల్ ఫిలిప్స్ ఆసక్తి వ్యక్తం చూపింది. హైదరాబాద్‌లో నాలెడ్జ్ హబ్ ఏర్పాటు అవకాశాలపై కూడా చర్చించేందుకు ముందుకొచ్చింది. ప్రపంచ ఆర్థిక వేదిక2026 వార్షిక సమావేశాల్లో భాగంగా స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో, ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందం ఫిలిప్స్ గ్లోబల్ నాయకత్వంతో భేటీ అయ్యారు. రాయల్ ఫిలిప్స్ వైస్ ప్రెసిడెంట్ , గ్లోబల్ హెడ్  జాన్ విల్లెమ్ స్కీజ్ గ్రాండ్ మాట్లాడుతూ.. ఏఐ రంగంలో తెలంగాణ చేపడుతున్న కార్యక్రమాలు తమను ఆకట్టుకున్నాయని చెప్పారు. ముఖ్యంగా ఆరోగ్య రంగంలో తెలంగాణ అమలు చేస్తున్న ఏఐ ఆధారిత సేవలపై ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన 'తెలంగాణ నెక్స్ట్‌జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీ 20262030' గురించి ప్రతినిధి



బృందం వివరించింది. 2030 నాటికి 250 బిలియన్ డాలర్ల లైఫ్ సైన్సెస్ ఆర్థిక వ్యవస్థ నిర్మించడమే ఈ విధాన లక్ష్యమని, మెడికల్ ఎలక్ట్రానిక్స్ సహా అనుబంధ రంగాలకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఔషధ తయారీ, పరిశోధనాభివృద్ధి (ఆర్ అండ్ డీ) రంగాల్లో ప్రపంచ స్థాయి, స్థిరమైన పారిశ్రామిక క్లస్టర్‌ను తెలంగాణలో నిర్మిస్తున్నామని చెప్పారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌లో భాగంగా ఔటర్ రింగ్ రోడ్ , రీజినల్ రింగ్ రోడ్ మధ్యనున్న ప్రాంతంలో పెరిఅర్బన్ రీజియన్ ఎకానమీ తయారీ, లాజిస్టిక్స్ కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.

**ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ..**

కొత్త లైఫ్ సైన్సెస్ విధానం, ఔషధ తయారీ వ్యూహాలు కలిసి తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు పునాది వేస్తాయని చెప్పారు. తెలంగాణలో ఇప్పటికే 2,000కు పైగా లైఫ్ సైన్సెస్ సంస్థలు, బలమైన ఐటీలైఫ్ సైన్సెస్‌హెల్త్ కేర్ టాలెంట్ బేస్, జీనోమ్ వ్యాలీ, 300 ఎకరాలకుపైగా విస్తరించిన మెడికల్ డివైసెస్, మెడికల్ ఎలక్ట్రానిక్స్ పార్క్ ఉన్నాయని మంత్రి వివరించారు. హైదరాబాద్ వైద్య పర్యాటకానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని, ఇక్కడి ఆస్పత్రులు ఇప్పటికే క్రిటికల్ కేర్, అంబులెన్స్ సేవలు వంటి రంగాల్లో ఏఐను సమర్థవంతంగా వినియోగిస్తున్నాయని చెప్పారు. భవిష్యత్తులో హైదరాబాద్‌ను ఏఐకు కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఏఐ సిటీని నిర్మిస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. "ఇదే సరైన సమయం. హైదరాబాద్‌లో నాలెడ్జ్ హబ్ ఏర్పాటు చేయడానికి ఇది ఉత్తమ అవకాశమని" మంత్రి పేర్కొన్నారు. తెలంగాణకు వచ్చి.. జీనోమ్ వ్యాలీని సందర్శించాలని మంత్రి  ఫిలిప్స్ నాయకత్వాన్ని ఆహ్వానించారు. తెలంగాణ లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ శక్తి నాగప్పన్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో ఇప్పటికే మెడ్ ట్రానిక్, ఒలంపస్, జీఈ వంటి అగ్రశ్రేణి సంస్థల ఎంబెడెడ్ ఇంజినీరింగ్, ఆర్ అండ్ డీ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. రాయల్ ఫిలిప్స్ వైస్ ప్రెసిడెంట్ జాన్ విల్లెమ్ స్కీజ్ గ్రాండ్ మాట్లాడుతూ.. ఆరోగ్య రంగంలో తెలంగాణ చేపడుతున్న ఏఐ ఆధారిత మార్పు అత్యంత ప్రశంసనీయమని అన్నారు. తమ నెదర్లాండ్స్ ప్రధాన కార్యాలయాన్ని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సందర్శించాలని

# సమస్యల పరిష్కారంలో ముందు ఉంటా



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (సుందిళ్ల) జనవరి 20 :** గ్రామ సమస్యలు తీర్చడంలో ముందు ఉంటా అని రామగిరి మండలం సుందిళ్ల గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం గ్రామంలోని వివిధ వార్డుల్లో వీధి దీపాలు లేక చీకటి మయంగా మారడంతో గ్రామ ప్రజల సమస్య దృష్టిలో పెట్టుకొని ఆయన విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. ఐదవ వార్డ్ సభ్యురాలు గర్రెపల్లి చంద్ర కళ నరేష్ గౌడ్,ఎనిమిదో వార్డు సభ్యులు భోగిరీ స్వప్న తిరుపతి,9వ వార్డు సభ్యులు రామగిరి స్టాలిన్, పదో వార్డు సభ్యులు ఈగ శ్రీజ ప్రశాంత్, 11వ వార్డు సభ్యులు కొడిమ్యాల రవి, 12వ వార్డు సభ్యులు విజయగిరి సదాశివా చారిల ఆధ్వర్యంలో ఈ వీధిదీపాలను సర్పంచ్ ముసుకుల నరేందర్ రెడ్డి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఈగ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఏదైనా సమస్యలు ఉన్నచో తమ దృష్టికి తీసుకురావాలి అని గ్రామ సర్పంచ్ నరేందర్ రెడ్డి గ్రామస్తులను సూచించారు.